## కాలవ్ఁ దాటని కథ

పురుషులందు పుణ్యపురుషులు వేరయా అన్నట్టుగానే రచయితల్లో కూడా సామాజిక స్పృహ వున్న రచయితలు వేరు. చైనాలో కన్‌ఫ్యూషియస్ ఒక రకం సామాజిక స్పృహ వున్న రచయిత అయితే, లిన్ యూ టాంగ్ అనే ఆయన చింతన మరో రకం.

కన్‌ఫ్యూషియస్ క్రీస్తుకు పూర్వం 479లో చనిపోయాడు. రెండు వేల నాలుగు వందల సంవత్సరాల తరువాత చనిపోయాడు లిన్ యూ టాంగ్.

కన్‌ఫ్యూషియస్ ఋషివంటివాడు. మత సంస్థాపకుడు కూడా. అంచేత స్వర్గంలో ఆయనకు మేళతాళాల్తో స్వాగతం పలికారు. గౌరవంగా విడిది ఏర్పాటుచేశారు. దేవసభలో సమున్నత స్థానం కల్పించారు.

లిన్ యూ టాంగ్ క్కూడా మరణానంతరం అంతటి ఘన సత్కారమే లభించింది దేవసభలో. లిన్ యూ టాంగ్ రాసిన ఇంగ్లీషు పుస్తకాన్ని దేవతలు కూడా కొందరు అప్పటికే చదివి వుండడంతో, టాంగ్ అంటే వెర్రి క్రేజ్ ఏర్పడిపోయింది. కొత్తగా దేవతలైనవాళ్ళల్లో,

### ఇద్దరు మహా రచయితలు



ముఖ్యంగా టాంగ్ రాసిన పుస్తకం "నా దేశం - నా ప్రజలు" లక్షల కాపీలు అమ్ముడుపోయింది స్వర్గంలో. వేదాంతంతో తలపండిపోయిన కన్‌ఫ్యూషియస్‌కు టాంగ్ పాప్యులారిటీ ఎందుకో అర్థం కాలేదు. ప్రశ్నించకుండా వుండలేకపోయాడు.

"మిస్టర్ టాంగ్! చైనా దేశానికి నేను నాగరికత నేర్పాను. సంస్కృతి నిచ్చాను. నా కన్నా ఎక్కువ గౌరవం పొందడానికి నువ్వేం చేశావ్?"

తల కూడా ఎత్తకుండా, నిమ్మకు నీరెత్తినట్లున్నాడు టాంగ్: "నా దేశాన్నీ, నా ప్రజలనూ అమ్మేశాను."

—కొండముది రుక్మిణీదేవి

---

వెచ్చటి యెండనూ గాలీ

–పుదయమైందప్పుడే అబ్బా కిటికీ లోంచి అదేవిటీ..

దుప్పటీ లుంగీ బిగించుకుని

"వోయ్ సునీ ఆ చిన్నిమొగ్గ విచ్చుకుంది చూశావ్"

" ఆ వొస్తున్నా లేచారా! మీకన్నా ముందే చూశానండీ ఒకే పువ్వుయెంచక్కుందో"

"అవును చాలా బావుందిస్మీ పుదయాన్ని యెర్రగా వెలిగిస్తూ"

–చందనపు వొంటి జుత్తు పరిమళం ముట్టడి వొళ్ళంతా ప్రకంపించే నువ్వు యిట్లా లాభం లేదు యిక–

"అలా రాకండి దగ్గరికి, ముందు స్నానం అన్నీ తొరగా కానిచ్చి, యీ ఆదివారం యెక్కడా కార్యక్రమాలు పెట్టుకోలేదుకదా"

"లేదు, యెవరూ రారు కూడా యిద్దరు స్టూడెంట్స్ తప్ప వాళ్లూ రారేమో"

"అయితే ఆ రెండు చాప్టర్లూ సాయంత్రం రాత్రీ దిద్దుకోవచ్చు"

"లేదోయ్ అవన్నీ పూర్తయ్యాయి. రాత్రి నువ్వలా నేను నిద్ర పోయాననుకొని నిద్ర పోయావు యెప్పట్లా నేను లేచి పూర్తి చేసి అదిగో. అట్లా కోపం తెచ్చుకోకు.. ఆ సమీక్షలూ అవీ పూర్తి చేశాను, లేదు, యిక మాట్లాడను. కాదు, నిజం మేల్కొను సరేనా"

–సునీ చురుకు చూపుల్లో కోపం మెరుపు ప్చ్ మెలకువా నిద్రా రెండూ వొకటిగా అనిపించి భయపెట్టే నిర్భర శూన్యం పురుగులా తొలచి వేస్తుంటే యెట్లా గడపనీ రాత్రులు–

–యేవిటీ పేపరు ఆదివారం కూడా అబ్బే... కుళ్ళిన కోడిగుడ్ల రాజకీయ అష్టావక్రులు ఆ రోగ్యాల రోగాల చిట్టాల వాతావరణం ప్రమాదం విపరీతం వుహు వోపిక లేదు యేదీ భ్రష్టు పేస్టు ప్రణాళికలూ వాగ్దానాలూ ప్రభుత్వాలూ విరిగిన విశ్వాసాల వంతెనలు కూలి పోయిన నమ్మకాల పిచ్చిక గూళ్ళు కొంచెం నమ్మకం ప్చ్. . . వెర్రి నమ్మకం కాకపోతే సమాధుల మీద తులసి మొక్కల్ని రక్షించినట్లు ఆదర్శాన్ని పోషించు కుంటూ, పూజించుకుంటూ గడపటమే జీవితం కాదని అలా గడపమని బోధించే వాళ్ల చేతిలోనే కళ్ళేలుంటాయని కొరడాలుంటాయని పురి కొయ్యలుంటాయని, కోహినూర్ వజ్రాల కిరీటా లుంటాయని కాల నాళికల కల్పనా నిధులుంటాయని చార్మ్ చరిస్మా నటన ద్రోహం నీర్సమైన మోసం అబ్బా నాలిక మంట యేమి వేడినీళ్లు చల్లార్చు చర్మం కాలి పోయేది చల్లార్చు నీళ్ళ సెగో మెదడు లోపలి మంటలసెగో ఆర్చు–

"సరిగ్గా కూచోవాలి మరి వోపిక లేకుంటే పిలవాలి కానీ చన్నీళ్ళు యింకాస్త వొంపుకునుంటే, యెట్లా యెర్రగా కందిపోయి, అరే తల తుడుస్తూంటే కదలటం యెందుకూ యిలా అలా"

"నేనూ సరేలే అబ్బ యెంత తేలిగ్గా వుంది"

"పక్కింట్లో అమ్మాయి సరోజ లేదూ నిన్న సాయంత్రం నుంచీ కనిపించడం లేదటండీ"

"అయితే ఏమిటి ?"

"యేమిటీ యౌవనంలో వుంది సంపాయిస్తూ వుంది, వాళ్ల నాన్నా, అమ్మా, అన్నయ్యా, బంధుబలగాల పరువూ ప్రతిష్ఠలేంగానూ !"

"అవునూ, వాళ్ల పరువేంగానూ యెంత బాధ్యత ఆ అమ్మాయి మీద వాళ్ల పరువూ మంచి పేరూ ఆ లేతభుజాల మీద, ఆ మనోలాలిత్యం మీద అవును ఆడపిల్లలే, ఆడవాళ్లే రక్షించాలి ఈ సమాజంలో కుటుంబ మర్యాదల్ని ప్రతిష్ఠల్ని, మగవాళ్ల మొగుళ్ల తండ్రుల తాతల ముత్తాతల, వాళ్ల పిలకల బొర్రల బండగుండెల మగతనాన్ని చాలా తనాల్ని తమ తమ గదుల్లోంచి మూసిన కిటికీల్లోంచి తలుపుల్లోంచి హృదయాల్లోంచి, చితికిన చిట్లిన గుండె

## వోగులాబీముళ్ళరోజు

### కె.యస్. రమణ

'నరాల బాధల్నించి పాపం . . . రక్షించాలి మరి"

-యిక ఉదయాల్లో విని పించదు కాబోలు సరోజ సంగీతప్రావాలూ, సాధనలూ నార్సిసన్ సోదరి అనుకున్నానే యింకొకరి సంగీతపు వేళ్ల నొక్కులకి పరివశిస్తుందా యిక యే సంగీత రక్షిస్తుందో ఆమెను యీ బండరాళ్ల మధ్య యే ప్రేమ మొక్కా మొలవదనీ సరోజకు మాత్రం తెలియదూ. యేమో యిక యే నక్షత్ర ధూళి సంగీతమో రక్షించాలి అంతే. అయినా సునీని యింతగా కదిలించేం, దేమిటీ, సునీ మితంగానే పరిచయాలుంచుకొనేది తనకు తెలిసినంత చెయ్యగలిగినంత ఆలోచించ గలిగినంత సమన్వయం చేసుకునే నేర్పూ, వోర్పూ అంటే ఆ నిగ్రహం అంటే యెంతో విస్మయం కానీ సరోజ విషయంలో మాత్రం మామూలు పరిచయాన్ని మించిన అను బంధం యేర్పరచుకొందేమో-

"చూడు సూ. . . సరోజ పెళ్లి చేసుకునుంటుం దనా నీ అనుమానం"

" అది అనుమానంగానే తేలిపోతుందేమోనని బాధ పడుతుంటే మీరు మరీనూ ఆడవాళ్ల స్థాయి యెదగందే సంస్కారం పెరగందే ఆ పరిస్థితులు కలగందే యేమి జరుగుతుంది. సరోజ సంస్కార స్థాయి యీ వాతావరణానికి సంబంధించింది కాదు. తనకు సరిపడే స్థాయి వాతావరణాన్ని యెంచకోవటంలో, పొందాలని ప్రయత్నించటంలో తప్పేముంది వూ . . . నా మనసేం బావున్నట్లు !".

"లేదని తెలుస్తూనే వుంది నీతో వొక్కమాట చెప్పి వెళ్లేపాటి స్నేహధర్మం పాటించలేదనేగా"

"బావుంది. మరీ వైయక్తికమైన ప్రతిదాన్నీ వెళ్లబుచ్చుకోటంలోనే స్నేహం వుంటుం దనుకోను. మనం టీ త్రాగుదాం . . . తర్వాత"

" తర్వాత "

"సినిమాకి . . . చాప్లిన్ సినిమాకి వెళ్తున్నాం"

"హమ్మయ్య యే సినిమా చెబుతావో అని కొన్ని సెకన్లు హడలిపోయాను. కానీ వాసుగాడి కూతురు బారసాలకి వెళ్లాలని ముచ్చట పడ్డావే నిన్న సాయంత్రం"

"యేం బారసాలో తర్వాత చూద్దాం లెండి. బారసాల పెళ్లీ యింకొక్కటి తక్కువ. అదీ . . . యిదీ జీవితాన్ని తిప్పేసే పాలించే ముచ్చటైన మలుపులు గతుకులు గోతులు పుట్టుకా, పెళ్లీ, చావు ప్ప బావుంది అంతేననిపిస్తోంది. వీటి చుట్టూ గానుగెద్దులా తిరిగే జీవితం "

-బర్త్, మారెటింగ్, డెత్, యెవరన్నారూ యీ వాక్యం గుర్తురాదే-జుత్తు వేళ్లతో చెరువుకుని సవరించుకుని

"యీ రోజే వెళ్లాలనే వుందీ, యేదో వొక రోజు వెళ్లి చూసొద్దాం నువ్వు తయారవు ముందు టిఫినూ అవీ కానిచ్చి"

గదిలోకి వెళ్లి కిటికీ వద్ద నుంచుని

- లేవీగా గులాబీ మెరుస్తూ యెండకి మళ్లీ లోపల యేదో అలజడి పురుగు తొలు స్తున్న




చప్పుడు, నిష్ఫలమైన నిరీక్షణా యిది. భావనకి వాస్తవ జీవనానికి మధ్య ముల్లులా పొడిచే శూన్యం గెంతగలిగితే-

"సునీ . . . గులాబీ మొక్కకి నీళ్లు పోశావా ?"

" ఆ వొస్తున్నా "

గులాబీ లేత కాలిన్యవు పచ్చటి ముళ్లూ, నాజూకు రేకలు, పసుపెరగా మెరుస్తూ కాంతి అంచుల్లా కత్తి అంచుల్లా ముద్దు పెట్టుకుంటే తియ్యగా కోసే సునీ పెదవుల్లా యీ రోజే విచ్చుకుని అప్పుడే యెంత యెదిగింది• గర్వంగా నిర్లక్ష్యంగా అవును అప్పుడే యేమందీ సునీ పుట్టుకా, పెళ్లీ, చావు గతుకలూ మలుపులూ యెవరివి యెక్కడికి నీడలూ కేకలూ తోకలూ మొహాలు వెతుక్కునే

నిరాధార ఆత్మలూ నిజాయతీ నిజం నిజాయతీ నీ ఆదర్శం కాదు. అది నీ అస్తిత్వంలో ఓ అంశం నువ్వు నిజాయతీ వ్యాధితో తీసు కుంటున్న మేం టువి• నమ్మకం. ప్రేమ, దయ వెతక్కు అర్థాలు. సజీవ ప్రవాహల్లో వెతక్కు పర మార్థాలు. వెతక్కు చూస్తూ వుంటావు ద్రోహం పెన్నులో కత్తి మెల్లగా చల్లగా తియ్యగా దిగుతుంది• చూస్తూ వుంటావు. శుష్క విలువల శూన్య సత్యాల శుష్క జ్ఞానాల పేరిట రక్తం కారని హత్యలు జరుగుతాయి. చూస్తూ వుంటావు. అబ్బా నలిపేస్తూ, చిదిమేస్తూ యేం చేసిందది చిన్ని వన్నెల గులాబీ తాలెత్తిందనా నవ్విందనా, పరిమళించేదనా ? అయ్యో, యేం చేసింది ముట్టడి నలిపివూపిపిండి పిప్పి చేసే క్రూరమైన నవ్వు అత్తరు రాసుకుంటారా నా నెత్తురు రాసుకోండి పోండి ! అయ్యో, నా అరచేతుల్లో పూచే చెమట గులాబీలు నా బియట్రిస్ బుగ్గలపై పూసే ప్రేమ గులాబీలు తెల్లవారని నా రాత్రి కను పాపల్లో విరిసే రేపటి కలల నెత్తుటి గులాబీలు . . . అబ్బ

భ్రమేనా ? గులాబీ వుంది . . కలేనా పగటి భ్రమేనా. పగటి కలేనా ? బతుకు అంతా భయం జాగ్రత్త పగటి కలవరించ వోహ్ శూన్యవు అగడ్త–

" యింకా గదిలో ఆ కిటికీ వొద్దనే కదలకుండా . . . తెమలరూ తొరగా మీరునూ, నేను సిద్ధం చేస్తాను ఆలోపు టిఫినూ "

–అవును గదిలో యెందు కిక్కడ కాఫ్కా పాత్ర లా ? మిస్టరీ ముడులు విప్పుకుంటూ అదృశ్య శక్తుల్తో వాదనలతో మనో వేదనలతో లేద్దాం పోదాం–

– తయారై రోడ్డు మీదకి – ప్రపంచంలోకి సునీ – నేనూ – మనుషులూ ప్రపంచం గుర్తు కదలిక చలనం చైతన్యవు. చైతన్యవు చైతన్య స్ఫురణ –

సునీ ఆటోని పిల్చిందప్పుడే యెక్కడికి వెళ్లాలో చెప్పిందప్పుడే.

ఆటో వేగంలో గాలి హోరులో శబ్ద కాలుష్యం లో

"అబ్బ మనుషులూ, మనుషూ ఖ్. అణుయుద్ధం జరిగితే యెవరమూ మిగలం కదూ "

"మిగలం మరో విధంగా మిగులు తాం. యెందుకు దిగులు· ప్రాణి మిగులుతుంది. నువ్వు చదివి చెప్పావే సాయంత్రం యెలుకలు మిగుల్తాయని మనిషి మిగలక పోవచ్చు . . "

"ప్రపంచ శాంతి ఆవశ్యకతను బోధించే చి



వల్లి అమ్మితో.... నల్లనయ్య

నఖ చిత్రం - పి. పి. నాయుడు, నాగూరు

త్రాలు కావాలి యిప్పుడు.' ది డే ఆఫ్టర్ 'లాంటి చిత్రాలు విరివిగా రావాలి ".

"అవును కాని శాంతికోసం కృషి చేయటం యిప్పుడు దేశాల సరికొత్త ఫ్యాషన్. ప్రపంచ శాంతికోసం కృషి చేయటంలో చాలా సౌలభ్యాలూ యిహ లాభాలూ వున్నట్లున్నాయి. చిత్రం తీస్తే అవార్డు వొస్తుందేమో కూడా. మీ శావీలిని తమ్ముడు తీస్తాడమో చెప్పి చూడు " నవ్వు తెరలుగా

" వాడి మాట యెత్తకండి. వాడూ వాడి ప్రపంచం . . . గుర్తుకు తేకండి " వుడుక్కునట్లు సునీ స్వరం.

ఆటో ఆగి. . కుదువుతో. . .

–అరె యెంతమంది పిల్లలు. అందరూ పిల్లలే వాళ్ల వెంట తల్లులూ తండ్రులూ

"మీరా ! అపూర్వం కాదు కానీ అద్భుతం. ఆదివారాలు కూడా మీకు సమయం అదీ సునీత గారూ వొచ్చారనే ఆశ్చర్యం కాదు కానీ అసాధారణం " సునీ చిర్నవ్వు

–వీడెలా వొచ్చాడు యీ సినిమాకి–

"బావున్నారు కదా. . . జీవితం మూడు సీరియెల్లూ ఆరు డైరెక్టు నవలలుగా సాగి పోతున్నట్లు విన్నాను " తెలీ కుండానే స్వరంలో దాగిన వ్యంగ్యం

" గురువుగారు భలే వ్యంగ్యంగా మాట్లాడతారు . . . వో నవల రాయటంలో చాలా బిజీగా వున్నాను. తొరలో కొత్తగా వొస్తున్న వార పత్రికలో సీరియలైజు అవుతుంది. చూస్తారు కదా . . . వొస్తానండీ అక్కడ మిత్రులు చూస్తున్నారు ".

–వూ, భార్యతో సినిమాకు రావటం అసాధారణం. ఆదివారాలు యింట్లోని వారితో గడపటం అసాధారణం. యెందుకూ! సినిమాకి ప్రియురాలు 'గుడికి యిల్లాలు బార్‌కి. బిజినెస్ పార్ట్నర్ మీటింగ్ నెక్కింగ్ కోర్టింగ్ వూయింగ్ మేరియింగ్ ఫ్రాయిడ్,


# రక్తదోషాంతక్*

ఆహ్లాదకరమైన రుచిగల ఆయుర్వేదపు సౌందర్య సుధ

రక్తదోషాంతక్....రక్తంలోగల దోషాలను తొలగించి మొటిమలను మచ్చలను వేళ్ళతో సహా నిర్మూలిస్తుంది. చాలావరకు సౌందర్య సాధనాలు చర్మపు పై భాగం మీద మాత్రం పనిచేసి మొటిమలను, మచ్చలను తొలగిస్తాయి. కాని ఆయుర్వేద ప్రాచీన పరంపరననుసరించి చేయబడిన రక్తదోషాంతక్ రక్తాన్ని శుద్ధిచేసి, లోపాలను సమూలంగా నిర్మూలిస్తుంది. మీ సౌందర్యపు సాధానికి పునాది స్వచ్ఛమైన రక్తమే. ఇందువల్ల ఆయుర్వేదపు రక్తదోషాంతక్ తీసుకొని రక్తాన్ని శుద్ధంగా, స్వచ్ఛంగా ఉండేలా చూసుకోండి, మచ్చలేని సౌందర్యాన్ని వరంగా పొందండి.

మోతాదు: నాలుగు చిన్న చెంచాల మందు, రోజుకు రెండుసార్లు భోజనం తర్వాత తీసుకోండి.




* వారి రిజిస్టర్డ్ ట్రేడ్ మార్క్

అఫాలీ ఫార్మసూటికల్స్ లిమిటెడ్

AD HOUSE 825TEL

ప్రేమూ వొకరి ముక్కు మరొకరు పిండుకోవాల్సిందే. అన్నీ వేరు వేరు అరలు-వేరు వేరు పద్ధతులు.విడిగా విడివిడిగా వేరు వేరు ప్రపంచాలు. ముక్కలు ముక్కలు కింద యే అంశవూ కలిపి చూడలేవు. కలిసి బతక లేవు-యే సూత్రమూ లేదు నిస్సహాయత నిర్దయలోలతఅన్న ముక్కల కిందే యీ పూసలు యేరగలవు కానీ సూత్రం యేదీ. సూత్రం సరే మొదట కుట్టు కుట్టూ వోస్టు మార్టమ్ చేయాలి కవంలా భావనలూ జీవితవూ ఆలోచనా ఆచరణా తన తన లోల లోల లలలా లేదు నెటైవ్ పరిస్థితుల మీదకి నెటైవ్ ప్రపంచం మీదకి నీ కుళ్లో, నీ పిరికి తనవూ, నీ దగుల్బాజీ తనవూ విప్పుకు విప్పుకమ్మా చూశ్లేను అక్షరాల్లో విప్పినా కొంత తెలుసుకుని వుందురే కొంత ప్రయోజనవు యేద్పేదే. నరాల్లో నెత్తురు వేడెక్కిస్తుందా రాయి మెదడు దిగ్భ్రమతో ఆలోచన మాని నిలిచి పోతుందా మొదటి ముద్దు అనుభవానికి పదారేళ్ల పడుచు పిల్ల గుండెలా కొట్టుకుంటుందా యింకేం రాయి చాలా తీరిక చాలా జీవితం ఖాళీగా వాస్తవంగానే భరించలేని వాస్తవమంత ఖాళీ,కొన్ని కొంత కాంపన్సేషన్స్ కొన్ని రొచ్చులకి రొష్టులకి పరివారాలు ప్రత్యామ్నాయాలు కావాలి కావాలి. మా మధ్య తరగతి బోలు ఖాళీ నిండుగా నింపాలి యేదో వోగాలి హైడ్రోజన్ దిగలాగదా నేల మీద నడవనిదా మేఘాల్లోకి హిప్ హిప్ –

– వుక్క-యేర్ కండిషన్డ్ చేయబడ్డం వల్ల వుక్క-కూల్ డ్రింక్స్-వాలు లోపల అనుమతి లేదు . . . గాడిద మార్కు బీడీలనే వాడండి. మా గాడిదకే మీ వోటు. రాబోవు వొస్తున్న ఆడేస్తున్న చిత్రాలు సెక్స్. క్రైం 'యే' క్లాస్ డం పటా పట్ వుత్తర దేశం వరదలు. దక్షిణ దేశం కరువులు. భారత నేత విదేశయానం . రెండు కానీ అంతటా నాలుగు విందులూ యెనిమిది సంతకాలూ. పదహారు వూల గుత్తులూ. జైహింద్. వుక్క - కేకలు - వుక్క - వూళలు- నిశ్శబ్దం silence కకావికలు. వికాకకలు హ్హా హ్హా హ్హా హమ్మయ్య యెన్ని అడుగుల పొడుగూ–


సినిమా ప్రారంభం. . . అయిపోతూ. . . పది నిమిషాల విరామ నరకం మళ్లీ ప్రారంభం. . . ముగింపుకు ముందే ముందూ వెనకా జనం లేవటాలు. చెమట వాసన తొక్కిసలాట. తోపుడు. అసహనం.వాసన నవ్వులు నిట్టూర్పులు లేత చీకట్లో కందిపోయిన పిల్లల అలసట మొహాలు. పెద్దల విసుకు మొహాలు చూటలు. కాంప్లిమెంట్స్. ఆర్గ్యుమెంట్స్.

"చాలా గొప్ప హాస్యం. వ్యంగ్యం కూడా యింకాస్త పెర్సనాలిటీ వుంటే గొప్ప హీరోలకేం తీసిపోడు "

–ముచ్చు వెధవా పెర్సనాలిటీ అంటే యేమిటో తెలుసునా నీకు–

"ఆ నగ్న శిల్పం చూట్టం యింకాస్సేపు వుంటే యేం పోయేది ? "

–అర్థమైందీ. అయ్యింటే గింజుకోక యింకా నీ యినొహిబిషన్ల . . . .




ముసుగు చింపేసుకుని. యితరులు చూడకుండా తను యితరులను చూస్తున్నది తెలిసీకుండా తను తనకే తెలియకుండా తను. యెన్ని చెంపదెబ్బలు. నిస్సిగ్గు నిర్లజ్జ. కుష్టు సమాజంపై యెన్ని వుమ్ములు. యెన్ని కన్నీళ్లు–

"హీరోయిన్ యెంత బావుందోయ్.. యెప్పటిదో యీ ఫిల్మ్ అప్పుడే అంత అందంగా వొక్క ముద్దూలేదు. అంత నిండుగానా బట్టలు. ఆ కాలంలో అంతే కాబోలు బొత్తిగా ఆదిమ మానవుల సినిమా చూపించావోయ్ వెధవ సినిమా"

–అవును చొంగకార్చుకుంటూ చూసి అర్ధరాత్రి మళ్లీ గుర్తు తెచ్చుకుని అలవాటైన శరీరాన్ని నొక్కి పట్టి పక్క మీద చీకటిలో. ఆత్మలహత్యా చీకటి సముద్రంలో. కాలకృత్యంలా. అలవాటులా. వో సిగిరెట్‌లా. విస్కీపెగ్‌లా. జలగలా సుఖాన్ని పీల్చుకుని. అవును. అందుకు మార్లిన్. టేలర్. సోఫియా అందరూ బట్టలు విప్పి నుంచోవాలి. ముద్దులు పెట్టేసుకోవాలి. దొర్లాలి యేం–

"గొప్ప ఆర్టుఫిల్మ్... యెంత వాస్తవికంగా పేదాస్ కొంత కొంత చిత్రించాడనుకోండి.. కొంత కొంత స్ఫురిస్తుంది"

–వాస్తవంకన్నా వాస్తవమైన కళావాస్తవం. కొంత కొంత యేడుమెదుకు. కేకు ముక్కలా కోసి చూపెట్టరాదూ యెంతో కొంత అవాస్తవాన్ని–

"మనం యింటికే తిన్నగా"సునీ చేతివేళ్ల బిగింపు–

"మీరింకా చాప్లిన్ స్పెల్ నుంచి బయట పడ్డట్టు లేరు.. వాళ్లందర్నీ చూడండి యెలా వెళ్లి పోతున్నారో హాయిగా... తమ ప్రపంచం. తమమాయలు. తమ నటనలు తమ కలుగులు అద్దం ముందు అందులో బట్టలు విప్పి చూసుకునే గుండెలెవ్వరికీ – వుండదు.. చూసినా తమదికాదని పంచించుకోగలరు సునాయాసంగా"

"నడుద్దావా"

"నాకూ నడవాలనే వుంది యిలా నెమ్మదిగా"

–అవును యెన్ని అడుగుల దూరం. యెన్ని యోజనాల దూరం. యెన్ని జీవితాల దూరం నడిచివొస్తున్నావో నాతో కాంతిలా యిప్పుడూ అప్పుడూ యెప్పుడూ–

సాయంత్రం యెండలో మనుషుల వాహనాల ప్రవాహంతో నిండుగా పొర్లుతూ సుడితిరుగుతూ హుందాగా నిండుచూలాలిలా రోడ్డు.. చిర్నవ్వులు మ్లానకాతర వదనాలు సారీ సారీ ట్రింగ్ బొంయ్ అమ్మా అయ్యా హాయ్

విప్లవాల యుగం మనది

యేసు తిరిగి వచ్చును

యెన్ కౌంటర్లన్నీ పోలీసుల హత్యలే

బీజే యెక్కడున్నావ్.. గోడల మీద రాతల రిజర్వేషన్ల కోసం మనం గొడవలు పడేవాళ్లం గుర్తుందీ... యిప్పుడు నీ చుట్టూ గోడలు నల్లగా

గోడల్లేని, జెండాల్లేని ప్రపంచంకోసం రండి పోరాడుదాం

యెక్కడైతేనేం మనిషి బతికే స్వేచ్ఛలేని వ్యవస్థ మీద తిరగబడుదాం లెండి

బీజే యేమయ్యావ్

ఆ పరమ స్వప్నం వేపు ప్రయాణంలో యే మజిలీలో వున్నావో మన స్వప్నాలు వొకటే మనల్ని కలుపుతున్న ఆర్ద్ర స్నేహానుభావం కన్నా మనల్ని కలిపి కట్టిపడేసే రాగ బంధం వొకటే.

రోడ్డంతా, మనుషులంతా అలికినట్లు చూపుల్లో తడి

"యేవండీ పర్సులో చిల్లర వుందా?"

వులిక్కి పడి

"ఆ అవును నాజేబులో వుండిపోయాయి యిదిగో కూరలు కొంటున్నావా"

–సునీ అంతే–చేసేస్తూ వుంటుంది – తను ఆలోచించి సగం చేసేవి పూర్తి చేస్తున్నట్లే – పూరణ – ఆ చరణ యీ జీవితంలో సునీలేని వెలితి వూహించుకోగలనా అది ఆచరణ లేని ఆలోచనలా భయకర శూన్యంలా నిస్సహాయ కాఠిన్యంలా అబ్బ వూహే దుర్భరం–

యిదేవిటీ లోలో తొలుస్తూ – నిరీక్షణలో విపల సన్నాహాలలోనే ముగిసిపోతూ ఆలోచనల్లోనే మురిగిపోతూ మన వొంటరి అంతిమశ్వాసల్లోనే అణిగిపోతూ – బీజే–

–అలా మొహం. శిలలా బిగించిన శిలా మొహంతో పిడికిళ్లలో నలుగుతున్న శూన్యంలో మండే చూపుల చురకత్తుల్ని రోడ్డు మీద చల్లుకుంటూ నడక యెన్నోజులు–

నీజీవితం పాతాలూ రాతలూ జీతంరాళ్లూ సునీ యింకా యింకా మించి అధిగమించి కాల్చేస్తూ నీలో జ్వాల – చూడు అలా చూడు – నువ్వు బద్దలు చేసుకొని రెక్కలతో రంగుల పూలతోటల మీదుగా – నిజంగా నువ్వు రాజుకుంటూ రగులుకుంటూ జ్వాలలా ఆకారాన్ని యేర్పరచుకుంటూ యెన్ని వేల జీవితాల దూరం బాటని మలచుకుంటూ వెళ్తున్నావో వెళ్లబోతున్నావో !

## కన్నులేలే కంటి మిన్నులేలే

ఏడోరంగు ఏదంటే
ఏ పక్క నించి
అని అడిగావా
వెనక్కి
పరిగెడుతున్న
చెట్లకి
తొందరేమిటో
కనుక్కున్నావా
నవ్వే పాపాయిని
నువ్వేనా సాకేది
కావేరి
ఆపా
వేరింటి
కాపురంలో
నూపుర నాదం
సరిగా
పదనీ !

– నందివాడ భీమారావు

ఆలోచన తెగి గేటు చప్పుడుకి అడుగులు ఆగి–

చూపు అప్రయత్నంగా గులాబీ మొక్క మీదికి – అరె యేమయ్యింది అయ్యో – తలకిందులుగా గులాబీరెమ్మ – విరిగి యింకా మొక్కకి అంటుకుని దీనంగా విరిగిందా – విరిచారా – యేదో లోపల సన్నటినెప్పి. కళ్లలో నీటిపొర, చిరిగి చిట్లి బాధగా యేదో లోపల యేదో సూత్రం నిర్దయగా ఆర్ద్ర రసానుబంధం తెగి – సునీ అనే కేకగా పెగిలి లోపల్నించి... నిశ్శబ్దంలో కలిసిపోయింది–

తొరగా నడిచివొచ్చి జాగ్రత్తగా కొమ్మతుంచి తదేకంగా చూసి–

"యెవరో యేదో దూకి పడి కొమ్మ విరిగిపోయి వుంటుంది యేంచేద్దాం వుండు అలానే లోపలికి తీసికెళ్లి వాజ్‌లో అమరుస్తా"

వెళ్తోంది నెమ్మదిగా – తొందర లేకుండా – తొట్రుపడకుండా

నిశ్శబ్దంగా సునీ వెంట – యిక తర్కం.ఆలోచన అనవసరం.యెలా విరిగిందో విరిగింది – యిప్పుడు ఫ్లవర్‌వాజ్‌లో మళ్లీ తలెత్తి అదేనవ్వు యెక్కడున్నా యేస్థితిలోనైనా అదే గర్వం – వాడినా చెరగని నిర్లక్ష్య మృదుత్వం కొంత వుపశమనం కలిగి – యింతకీ గేటు వేయడం మరిచ్చాని వేశానా! యెలా జరిగింది ఆలోచించకు యిక–

లేదు. ఆకల్లేదు. వినవు. వినదు .సునీ ఆమ్లెట్లూ బిస్కట్లూ టీ నిజమే. కొంత ఆకలివున్నట్లే వుంది సుమా – రెండు క్యాసెట్ల కాలం బరువుగా పల్చటి పొరలా కమ్ముకున్న విషాద స్వరమేఘాలు – పంకజ్ – సైగల్ – ముఖేష్ – సచిన్‌దేవ్ – స్నానం – కాఫీ – పిల్లల పరీక్షల పత్రాల దిద్దుడూ. లలాట లిఖితాలూ చెహోవ్ చెర్రీ ఆర్చర్డ్, డొమ్సన్ హ్యామన్ యెస్సెన్స్ – భోజనం–

గదిలో గులాబీ – ఫ్లవర్ వాజ్‌లో

చూపులు నిలిచే బిగిసి

గలగల చప్పుడు సున్నితంగా – సునీ మంచం మీద పడుకుని తలముందుకి వొంచి

"యేమిటీ యింకా గులాబీని చూస్తున్నారా – దాని నవ్వు అలాగే వుంది – పరిసరాలు వేరైనా అదే పొగరూ స్వచ్ఛతా. నీలివర్ణంలోకి యింకిపోతున్న యెరుపు జీవం అయినా జీవితం ఐపోదు రేపు.మళ్లీ మరో మొగ్గగా దర్శనమిస్తుంది.యింకా అందంగా విచ్చి మన హృదయాల్ని కొత్తవుత్తేజంతో నింపుతోంది – మనము....." యింకా యేదో చెప్పబోయి కళ్లలోకి చూసి చప్పున ఆపి నవ్వింది మెల్లగా

–యేదో సమన్వయానికి యెప్పుడూ ప్రయత్నిస్తుంది సునీ. యేదో ముడివేయటానికి యేదో కలిపి చూడటానికి యేదో సంలీనతకి మాటల్లో చేతల్లో జీవితంలో అన్నీ తనలోకి యిముడ్చుకుని తనది చేసుకుని తలొంచి–

తన అస్తిత్వానికి తానే గర్విస్తునట్లున్న గులాబీ

సునీ లాలన. కళ్లమెరుపులో వేళ్ల బిగింపులో ఆహ్వానం–

అలసటలోంచి తృప్తిలోంచి మెరిసే చూపుల్తో దగ్గరికి లాక్కుని జుత్తునిమిరి "పడుకో చిన్నా" అభ్యర్థనా, మందలింపు.వాత్సల్యం.కంపించే స్వరం

కళ్లుమూసుకొని

బరువుగా క్రమబద్ధంగా శ్వాస – సునీ నిద్ర–

బెడ్ లైట్ స్విచ్చినొక్కి రేపు చెప్పాల్సిన పాఠం హాలోమెన్ బోలుమనుషులు చదువుతూ ఆలోచిస్తూ

అబ్బయెంత రాత్రి మిగిలివుంది.యింకా లోపల పురుగులా తొలిచే అశాంతి – దీనంగా వినవొచ్చే ఆ హీన స్వరాలేమంటున్నాయి.కొంతప్రేమ. కొంత దయ. కొంత నమ్మకం .అవును అన్నీ కొంత కొంతే. చాలంటున్నాయా . అల్ప సంతోషాలు . అసహాయత్వాలు.వెచ్చటి నెత్తురు కన్నీళ్లు-నువ్వెంత గాఢంగా ప్రేమిస్తున్నావ్. జీవితాన్ని – యుద్ధాల్నీ హైలాకల్నీ బీజేల్నీ . సునీని కలిపిన కలిసిన ప్రపంచాన్ని ప్రేమించు, గాఢంగా ప్రగాఢంగా ప్రేమించు జీవితాన్ని 'జీవించు' .

–వాడిన గులాబీ రేకులు రెండురాలి తలవాలి వుదా గోధుమ. నీలిరంగుల రక్తం ముద్ద. యెండిన రక్తం రంగు ముద్ద. కళ్ల నిండుకూ పల్చటి ట్రాన్స్‌పరెంట్ చీకటి ప్చ్ లేదు నిజంగా ఐపోలేదు. కలలు కంటున్న గులాబీ మొక్క తపస్సు వుదయాని కల్లా మరో చిన్ని వన్నెల గులాబీగా ఫలించకపోదు.

తలుపు చప్పుడు

"యెవరూ – యెవరదీ"

–పరిచిత కంఠం స్మృతుల కలకలం–

"బీజే – నువ్వా యెన్నాళ్లకి"

బీజే స్థిరమైన చూపులు

"యేమిటా బీజే"

యీరాతపని నువ్వే చెయ్యగలవు తొరగా – చాలా తొరగా కావాలీ పని"

అర్థమైంది.

"లోపలికిరా"

ప్రవాహాల కట్టు తెగినట్లు ... మాటలు... నెమ్మదిగా స్థిరంగా వేగంగా తేలికగా... స్వచ్ఛంగా నెత్తుర్లా, కన్నీళ్లలా....

"ప్చ్ యీ సిద్ధాంతాలూ, చర్చలూ మనల్ని ప్రారంభించిన చోటనే వొదిలిపెడతాయి. నాకసహనం – నీ యుద్ధం నువ్వు చెయ్యి... నిజం.... యింటెన్సిటీ లేని జీవితాన్ని నేను భరించలేను" బీజే స్వరంలో కంపనం–

ఆకారం మెరవటం ప్రారంభించి మెల్లగా వొవేవు

సందడికి నిద్రలేచి వచ్చిన సునీ కళ్లు – కిటికీలోంచి పచ్చటి ఆకులతో వూగుతున్న మొక్క – గదిగోడలూ వస్తువులూ – పల్చటి స్వచ్ఛమైన వుదయ కాంతిలో సజీవంగా మెరుస్తున్నాయి. ●

